వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 329 గురువారం | 18 జులై 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

## 47మంది లబ్ధిదారులు..

రూ.47.05 లక్షల విలువైన చెక్కులు

ఎంపీ కడియం కావ్య



8 లో..

వివరాలు 2లో..

# ఓపెన్ సవాల్




**దోమలు, ఈగలు, విషపురుగులకు నిలయాలుగా ఓపెన్ ప్లాట్స్**

**ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు**

**చుట్టుపక్కల ఇండ్లలోకి పాములు, తేళ్లు**

**భయాందోళనలో స్థానికులు**

**అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం**

సీజనల్ వ్యాధులపై సీరియస్‌గా ఉన్న మహబూబాబాద్ మునిసిపల్ అధికారులకు 'ఓపెన్ ప్లాట్స్' ఒక సవాల్‌గా మారాయి. మహబూబాబాద్ కొత్త జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత పట్టణ ప్రాంత విస్తీర్ణం రోజురోజుకూ పెరిగిపోయింది. అందులో భాగంగానే గతంలో ఉన్న వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారాయి. కొందరు గృహ నిర్మాణాలు చేపట్టగా మరి కొందరు ఇతర అవసరాలకోసం కొనుగోలు చేశారు. దీంతో పట్టణంలో ఓపెన్ ప్లాట్ల సంఖ్య పెరిగిపోయాయి. ఇవే వివిధ వ్యాధులకు కారణంగా మారుతున్నాయి. మురికినీటి గుంతలను తలపిస్తున్న ఓపెన్ ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరిగాయి. దోమలు, ఈగలకు నిలయాలుగా మారాయి. పాములు, తేళ్లు చేరి చుట్టుపక్కల వారిని భయాందోళనలకు గురి చేస్తున్నాయి. అయితే ఓపెన్ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థల యజమానిపైనే ఉంటుంది. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై మునిసిపల్ అధికారులు గతంలో భారీ జరిమానాలు విధించేవారు. నేడు అలాంటి చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలున్నాయి. అధికారుల ఉదాసీనత ఓపెన్ ప్లాట్స్ యజమానులకు ఊరటనిస్తుంటే చుట్టు పక్కల నివాసముండేవారు మాత్రం ఎప్పుడు ఏ విష పురుగు ఇంటిలోకి వస్తోందనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, మహబూబాబాద్



కథనానికి స్పందన

2లో..

# అధిక శబ్దం చేస్తే చర్యలు తప్పవు

వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

150 సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొక్కించిన ట్రాఫిక్ పోలీసులు

వరంగల్ వాయిస్ కథనానికి స్పందన



8లో

## బలాకా, విజయామాతగా అమ్మవారు



# “ఓపెన్” సవాల్

**దోమలు, ఈగలు, విషపురుగులకు నిలయాలుగా ఓపెన్ ప్లాట్స్**

**ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు**

**చుట్టుపక్కల ఇండ్లలోకి పాములు, తేళ్లు**

**భయాందోళనలో స్థానికులు**

**అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం**





**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సీజనల్ వ్యాధుల నుంచి నగర ప్రజలకు రక్షణ కల్పించాలన్న లక్ష్యంతో వారానికి ఒక రోజు డ్రై డేగా పాటిస్తున్న మునిసిపల్ అధికారులు ఓపెన్ ప్లాట్స్ పై మాత్రం ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడిన తర్వాత పట్టణ ప్రాంతం పెరిగిపోయింది. దీంతో కొత్త కొత్త కాలనీలు పుట్టుకొచ్చాయి. అందుకు తగినట్లుగా మునిసిపల్ అధాకారులు వసతులు కల్పించడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు.

## ఓపెన్ ప్లాట్స్ తోనే సమస్యలు..

పట్టణంలో ఓపెన్ ప్లాట్స్ సంఖ్య గణనీయంగా పెరిగిపోయాయి. కొద్ది మొత్తంలో డబ్బులు ఉన్నవారు ప్లాట్స్ మీదనే ఇన్వెస్ట్ చేస్తున్నారు. తిరిగి మంచి ధర రానే విక్రయాలు చేస్తున్నారు. దీంతో ఓపెన్ ప్లాట్స్ చిట్టి అడవులను తలపిస్తున్నాయి. వీటితోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఓపెన్ ప్లాట్లలో వర్షపు నీరు నిలిచి అవి దోమలు, ఈగలకు నిలయాలుగా మారుతున్నాయి. చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. పాములు, తేళ్లు, ఇతర విష పురుగులకు ఆవాసాలుగా మారాయి. దీంతో ఓపెన్ ప్లాట్స్ పరిసరాలు భయానకంగా మారుతున్నాయి. అటువైపు ఎవరైనా వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడు ఏ విషపురుగు భారిన పడాల్సి వస్తుందోనన్న భయంతో చుట్టు పక్కల వారు జీవనం సాగిస్తున్నారు.

## 19వ వార్డులో..

మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డు హరికిషన్ మిల్ రోడ్డు ఇలాంటి పరిస్థితే దర్శనమిస్తోంది. పిచ్చి మొక్కలు పెరగడంతో పాములకు నిలయాలుగా మారాయి. నిత్యం చుట్టు పక్కల నివాసముంటున్న వారి ఇండ్లలోకి విష పురుగులు వచ్చి చేరుతున్నాయి. స్థల యజమానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇక్కడే కాదు ఇలాంటి పరిస్థితులు మానుకోట పట్టణంలో అనేకం ఉన్నాయి. వాటిపై మునిసిపల్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## అధికారులు ఉదాసీనత..

గతంలో ఓపెన్ ప్లాట్లపై మునిసిపల్ అధికారులు సీరియస్‌గా వ్యవహరించేవారు. సీజనల్ వ్యాధులకు ఇవే కారణంగా మారుతున్నాయన్నాయంటూ భారాగీనే జరిమానాలు విధించేవారు. అవసరమైతే మునిసిపల్ సిబ్బందే పిచ్చి మొక్కలను తొలగించి అందుకు పరిహారంగా స్థల యజమానినుంచి సేకరించేవారు. సీజన్ వ్యాధులనుంచి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించేందుకు డ్రై పాటించడంతో పాటు ఓపెన్ ప్లాట్లపై కూడా నిక్కచ్చిగా వ్యవహరించడంతో కొంత వరకు వ్యాధులను అరికట్టగలిగారు. నేడు మునిసిపల్ అధికారులు ఉదాసీనత ప్రదర్శించడంతో ఓపెన్ ప్లాట్స్ యజమానులకు ఊరటలభిస్తోంది. ఈగలు, దొమల సంఖ్య గణనీయంగా పెరిగి వివిధ వ్యాధులకు కారణంగా మారుతున్నాయి. విష పురుగులకు నిలయాలుగా మారి ఆయా ప్రాంతాల్లోని వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ విషయంలో మానుకొట మునిసిపల్ అధికారులు సీరియస్ గా వ్యవహరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఓపెన్ ప్లాట్లలో మొలచిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు ఒక ప్రణాళిక రూపొందించి స్థానికులకు విషపురుగుల నుంచి రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.






# అధిక శబ్ధం చేస్తే చర్యలు తప్పవు

**వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**

**150 సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొక్కించిన ట్రాఫిక్ పోలీసులు**

**వరంగల్ వాయిస్ కథనానికి స్పందన**


జిల్లాలో లక్ష రుణమాఫీ లబ్ధిదారులు 22,061

వరంగల్ వాయిస్

Evening Daily

ఎవడి గోల వాడిదే!

బోనమెత్తిన కురుమలు

రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

పోటెత్తిన భక్తులు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎవడి గోల వాడిదే పేరిట వరంగల్ వాయిస్ లో ప్రచురించిన కథనానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. వాహన దారులను భయభ్రాంతులకు గురి చేస్తూ శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న బైక్ రైడర్లపై ట్రై సిటీ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వాటికి సంబంధించిన సుమారు 150 సైలెన్సర్లను వరంగల్ ఎంజీఎం జంక్షన్ లో గురువారం రోడ్డు రోలర్ సహాయంతో తొక్కించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత అత్యధికంగా శబ్ధం చేస్తూ దూసుకుపోవడం ఒక ఫ్యాషన్ గా మారిందన్నారు. ఇలాంటివి పునరావృతం అయితే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమం లో వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, హనుమకొండ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ షకూర్, కాజిపేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నాగబాబు, ట్రాఫిక్ ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యతతోనే రాజకీయ భవిష్యత్తు

**పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల బాలరాజు నేత**



**వరంగల్ వాయిస్, లింగాల గణపురం:** ఐక్యతతోనే పద్మశాలీలకు రాజకీయ భవిష్యత్తు ఉంటదని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పద్మశాలి సత్తా చాటాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజు నేత పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కారంపూడి చంద్రయ్య తల్లి దశదినకర్మకు హాజరయ్యారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు మనదే, ఐకమత్యంతో అందరూ కలిసికట్టుగా ఉండి పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన శక్తిగా పద్మశాలి ఉన్నారని, రాజకీయ శక్తిగా ఎదగాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని అన్ని జిల్లా కమిటీలు పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత, జిల్లా నాయకులు శ్యామల పరమేశ్వరి నేత, గూడేలి సత్యనారాయణ నేత, కారంపూడి చంద్రయ్య నేత, శ్యామల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన నల్లబెల్లి ఎస్ఐ ప్రశాంత్ బాబు



**వరంగల్ వాయిస్, నల్లబెల్లి :** స్థానిక పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన టి.ప్రశాంత్ బాబు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝాను మార్యాదపూర్వకంగాకలుసుకొని మొక్కను అందజేశారు. నీజాయితీతో విధులు నిర్వహించాలని సీపీ నూతన ఎస్ఐకి సూచించారు.

## నలుగురు దొంగల అరెస్టు



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై జానీ పాష ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం గొర్రెకుంట క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు రెండు స్కూటీలపై అనుమానాస్పదంగా ప్రయాణిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా వారు కాశిబుగ్గకు చెందిన పల్లకొండ ఉపేందర్, పల్లకొండ వంశీ, పులిచేరి ప్రసాద్, జూలూరి ధనుష్ లను తెలిపారు. వీరు గతంలో గొర్రెకుంటలోని టీజీఎన్పీడీసీఎల్ ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ షెడ్ లోని కాపర్ వైర్లను, గోపాల్ రెడ్డి నగర్ ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను, హరిహర ఎస్టేట్ లోని అపర్ణ అపార్ట్ మెంట్ లో ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను దొంగతనం చేసినట్లు వెల్లడించారు. దీంతో ఆ దొంగతనాలకు వాడిన స్కూటీలను పోలీసులు సీజ్ చేయడంతో పాటు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గురువారం కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతుందని గీసుగొండ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జానీపాష, ఏఎస్సై సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

**రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీలో భాగంగా నేడు లక్షలోపు ఉన్న రైతులకు అకౌంట్లోకి రుణమాఫీ డబ్బులు వేస్తున్న శుభ సందర్భంగా సీఎం చిత్రపటానికి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రైతులు, నాయకులతో కలిసి హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట శాసనసభ్యుడు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీడియాతో మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు డిక్లరేషన్ లో భాగంగా ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వరంగల్ లో రాహుల్ గాంధీ చేసిన ప్రకటన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15లోపు 2 లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు గురువారం మొదటి విడతగా లక్షరూపాయల పంట రుణాలు తీసుకున్న రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయబోతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. రైతులను అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకు రావాలనే సంకల్పంతో, తెలంగాణ రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రుణమాఫీకి పూనుకుంది. ఇది ఒక సాహసోపేతమైన నిర్ణయం. సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. అదేవిధంగా రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీకి ముందుకు వచ్చింది. మొదటి విడతగా రుణమాఫీ చెందుతున్న రైతులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తుంది ప్రతిపక్షాలు చేసే అసత్యాలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించుకోవాలని మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, రైతు సంఘం నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని కొత్త భవనంలోకి మార్చాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం వరంగల్ ను అంబేడ్కర్ భవన్ ముందు ఉన్న కొత్త బిల్డింగ్ లో మార్చులని హనుమకొండ కలెక్టర్ ను కలిసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మెమొరాండం అందజఏశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పీఎంహెచ్ బాలికల వసతి గృహం హనుమకొండ, పీఎంహెచ్ బాలికల వసతి గృహం వరంగల్ రెండు ఒకే క్యాంపస్ లొ నడుస్తున్నాయి, రెండూ హాస్టల్ భవనాల మధ్యలో కనీసం గోడ కూడా లేక పోవడంతో ఎవరు ఏ హాస్టల్ విద్యార్థినో తెలుసుకోవడం చాలా కష్టం అవుతుంది. వీటిలో దాదాపుగా 500 మంది విద్యార్థినులు ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. అందరు విద్యార్థినులు కాలేజీ పోవడానికి ఉదయం వీరందరు ఒకే సారి స్నానం, కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరిపడా నీళు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, అంబేడ్కర్ భవన్ ఎదురుగా ఉన్న గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం వారు నిర్మించిన కొత్త భవనంలోకి పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం జులై వాడ, వరంగల్ ను మార్చాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, భాస్కర్ నాయక్, రోహిత్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు అప్రెంటిషిప్ జాబ్ మేళా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 2021 మార్చి నుంచి 2024 మార్చి వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో వివిధ ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు అప్రెంటిషిప్ చేయుటకు ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాల హనుమకొండలో రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అప్రెంటిషిప్ జాబ్ మేళా నిర్వహించబడునని డీఐఈఓ ఏ.గోపాల్ తెలిపారు. ఈ అప్రెంటిషిప్ జాబ్ మేళాలో పాల్గొనే విద్యార్థులందరూ, తమ తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, రెండు బయో డేటాలతో ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల హనుమకొండలో హాజరు కావలన్నారు.సెలెక్ట్ అయిన విద్యార్థులకు నెలకు రూ.7,000 చొప్పున ఆర్డీఎస్డీఈ వారు ఉపకార వేతనంగా చెల్లిస్తారని జిల్లా వృత్తి విద్యాధికారి ఏ.గోపాల్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పారామెడికల్ కోర్సులకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 నంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంజినీరింగ్, కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సులలో అప్రెంటిషిప్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు, వ్యాపార సంస్థలు, హాస్పిటల్స్, ల్యాబ్స్ మొదలగు వారు పాల్గొని అప్రెంటిషిప్ కోసం అవకాశం ఇస్తారని తెలిపారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు 2021 నుంచి 2024 విద్యా సంవత్సరం వరకు పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఐఈఓ హనుమకొండ ఏ.గోపాల్ తెలియజేశారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, హనుమకొండ ప్రిన్సిపల్ బేదుదం శ్రీనివాస్ ని 8688 41698 లో సంప్రదించగలరని తెలిపారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** రైతును రాజు చేయడమే లక్ష్యంగా రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరఫున మాట ఇచ్చాం, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్న సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం శాయంపేట బస్టాండ్ సెంటర్ నుంచి రైతు వేదిక వరకు నాయకులతో కలిసి రెట్కతులు ర్యాలీ తీశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 31వేల కోట్లు, సుమారు 65 లక్షల మంది రైతులకు రెండు లక్షల చొప్పున రుణమాఫీ జరుగుతుందని చెప్పారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఒక్క లక్ష వరకు రుణమాఫీ జరుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 వరకు మొత్తం రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సాక్షిగా ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ప్రకటించిన తేదీలోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, తహసీల్దార్ సుభాషిని, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల అధికార ప్రతినిధి చిన్నం రవి, నాయకులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, కందగట్ల రవి, చల్లా చక్రపాణి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, జంగారెడ్డి, గజ్జి ఐలయ్య, కొమ్ముల భాస్కర్, మోత్కూరి భాస్కర్, మారెపల్లి క్రాంతి కుమార్, మారేపల్లి రాజు, వరదరాజు, ఎండీ సాదిక్, మాదిరెడ్డి ప్రపంచరెడ్డి, వైనాల కుమారస్వామి, మామిడి మారుతి, భాషని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్ లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 27, వేల 249, మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు 12 డిసెంబర్ 2018, లేదా ఆ తరువాత మంజూరయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09 డిసెంబర్ 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని, మొదటి విడత 1, లక్ష వరకు, రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సుమారు (62) బ్యాంకులు, సహకార శాఖ (6) బ్యాంకులు, (18 ) సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు, జి.సుమలత, ఏఎస్ఓ, 7036081844, సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902, ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు. ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీ కె.అభిమన్యుడు, డీసీఓ సత్యనారాయణ, ఎల్డీఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి.సారయ్య, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు కట్టుబడిన పార్టీ కాంగ్రెస్

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నదని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్ లో ఎమ్మెల్యే రేవూరి ఎడ్ల బండి ఎక్కి నడిపారు. అనంతరం హౌస్ బుజుర్గ్ గ్రామం నుంచి ఎమ్మెల్యే స్వయంగా బైక్ నడుపుతూ కటాక్ష పూర్, నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, పెద్దాపురం, లింగమడుగుపల్లి, అక్కంపేట, నాగయ్య పల్లి, ఆగ్రంపాడ్ మీదుగా ఆత్మకూరు వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం అమలు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, పేదలకు రూ.5లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రతి రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ విధానంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతన్నలను ఆదుకున్న పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీయేనని, వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ గారు ప్రకటించిన విధంగా రూ. 2లక్షల రుణమాఫీ నేటి నుంచి అమలు చేయబోతున్నామని అందుకు 31వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, కానీ అంతకంటే నెలరోజుల ముందే ఇచ్చిన హామీని నిలబెట్టుకుని నేడు రూ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసి 7వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. మూడు విడతల్లో రైతు రుణమాఫీ చేయబోతున్నామని నేడు లక్ష నెలాఖరులోపు లక్షన్నర , ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. రైతు రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడని దమ్ముంటే సవాల్ ను స్వీకరించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అసెంబ్లీ ముందు గాంధీ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. కుంటి చాకులతో తప్పించు కోవాలని చూస్తే ప్రజలు బుద్ధిచెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# రైతన్నల రుణమాఫీ హర్షనీయం

## నేతన్నల రుణాలన్నింటినీ మాఫీ చేయాలి

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల రెండు లక్షల రూపాయల రుణాల మాఫీ అమలులో భాగంగా గురువారం మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం హర్షణీయమని, దీనిని స్వాగతిస్తున్నమని, అలాగే చేనేత సహకార సంఘాల, కార్మికుల వ్యక్తిగత రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో చేనేత, పవర్ లూమ్ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదన్నారు. సరైన పనులు లేక కార్మికులు అత్యంత దుర్భరంగా జీవిస్తున్నారని అనారోగ్యాలతో ,అప్పుల పాలై బలవన్మరణాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు గత11ఏండ్లుగా ఎన్నికలు జరపక నిర్వీర్యమైనాయని, ఆర్థికంగా స్తోమత లేక కార్మికులకు సరైన పనులు కల్పించలేక పోతున్నాయన్నారు. నేతన్నలకు చేతినిండా పని కల్పిస్తామని, చేనేత వస్త్రాల నిలువలను ఖరీదు చేస్తామని, చేనేతసహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల చేనేత శాఖ మంత్రి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరిచేందుకు చర్యలు చేపట్టి నేతన్నలను ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ సందర్భంగా పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్, కాంగ్రెస్ నాయకులు మడికొండ శ్రీనివాస్, పావుశెట్టి వెంకటేశ్వర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, స్థానిక మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన ప్రభుత్వం

## రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది. అందులో భాగంగా నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి విడతగా రైతులకు లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 57 వేల 129 మంది రైతులకు 249 కోట్ల 61 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్లు, పాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, బ్యాంక్ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్బందులు తలెత్తకుండా రుణ మాఫీ


## ఫిర్యాదుల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు



**వరంగల్ వాయిస్, ములుగు :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, పీఎస్, సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సీఈఓలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12,906 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రుణమాఫీలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 9మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీపై ఫిర్యాదుల పరిష్కారానికి మండలాల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారుజిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, లీడ్ బ్యాంక్ అధికారి డీసీఓ సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పీఎస్, సీఎస్ సొసైటీ చైర్మన్లు, సీఈఓలు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా రుణ మాఫీ

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందన్నారు. రెండవ విడత ఈ నెల 31 నుంచి ప్రారంభం అవుతుందని అన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు టోకరా

## ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

## భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ గురువారం పత్రిక సమావేశంలో తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయాలలో సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కాంట్రాక్టు తనకి వస్తుందని నమ్మబలికి కరీంనగర్ టౌన్ కు చెందిన గుర్రం శ్రీనివాసరావు, అతని వద్ద పని చేసే సన్నాయిల సుభాష్, మోకిడి అశోక్ కలిసి భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగులు, ఆశావాహుల నుంచి ఒక్కొక్కరి వద్ద లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం దాదాపు 50 నుంచి 60 లక్షలు వసూలు చేశారు. కొన్ని రోజులు జాబు కల్పించినట్లు వారిచే డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగేసరికి వారికి అనుమానం రావడంతో గుర్రం శ్రీనివాసరావును బాధితులు నిలదీశారు. కొంత మందికి డబ్బులు తిరిగి ఇచ్చాడు, మిగతా బాధితులకు చెక్కులు రాసి ఇవ్వగా శ్రీనివాసరావు అకౌంట్ లో డబ్బులు లేకపోయే సరికి డబ్బులు చెల్లించిన నిరుద్యోగులు శ్రీనివాసరావును మరోసారి నిలదీసి అడగగా అతడు, అతడి కింద పని చేసే వ్యక్తులు అందరు కలిసి భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం పక్కన వారిని కొట్టి వారి వద్ద గల చెక్కులను లాక్కొని చంపుతానని బెదిరించారు. ఈ విషయమై భాదితుడైన పిర్యాదిదారుడు దొంగల చందు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో శ్రీనివాసరావు, అతని కింద పనిచేసే సుభాష్, అశోక్ పై ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై కేసు నమోదు చేసి నిందితులైన పై వారిని పట్టుకొని వారి నుండి అట్టి చెక్కును, వారి వద్ద గల ఒక కారును స్వాధీనపరచుకొని గురువారం వారిని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎవరైనా ఇలా నిరుద్యోగుల, ఆశవాహలను ఆసరాగా చేసుకుని ఉద్యోగాలు పెట్టిస్తామని డబ్బులు వసూలు చేసి మోసం చేస్తే చట్ట పరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే ఎవరైనా ఇలా మోసపోయి ఉంటే వెంటనే వచ్చి సంబధిత పోలిసు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ కిరణ్ కోరారు. ఈ కేసు చేధనలో ఉత్తమ విధులు నిర్వర్తించిన డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, భూపాలపల్లి, సీసీఎస్ ఎస్ఐలు ప్రసాద్, సుధాకర్, రమేష్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ సదానందం, భూపాలపల్లి పీఎస్ కానిస్టేబుల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబులను ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# జిల్లా మాల మహానాడు అధ్యక్షుడిగా బొల్లం రామ్ కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ మాల మహానాడు సమావేశం హంటర్ రోడ్డులోని నందనార్ మాల కళ్యాణ వేదికలో వరంగల్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరం రామచంద్ర రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ హాజరవగా, ప్రత్యేక ఆహ్వానితులుగా జాతీయ మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబు రావు, జాతీయ కార్యదర్శిగా ఆశోద భాస్కర్ హాజరై వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా బొల్లం రామ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెన్నరాజు, మేడి అంజయ్య, ఆశోద పురుషోత్తం, ఎలుక దేవయ్యతో పాటు జిల్లా నాయకులు, వరంగల్ జిల్లా మాల మహానాడు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తనను వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షులు, జాతీయ నాయకులకు బొల్లం రామ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# రుణమాఫీపై నిర్ణయం చరిత్రాత్మకం

## జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** రైతుల కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని, మాట తప్పని, మడమ తిప్పని ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ పార్టీ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి దాన్ని అమలు చేశారన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ ఒక లక్ష రుణమాఫీ కూడా పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. అలాంటిది దేశ చరిత్రలో తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీపై తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసిందని వెంటనే బీఆర్ఎష్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేయాలని సాయిలి ప్రభాకర్ అన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పాట కీలక పాత్ర పోషించిందని, అలాంటి కళాకారులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమను కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదుకోవాలని ఉమ్మడి జిల్లా కళాకారులు కోరారు. ఉద్యమంలో కళాకారులు గోషీ, గొంగడి వేసుకుని డప్పు సంకనేసి కాలుకి గజ్జ కట్టి గలమెత్తి గర్జిస్తూ పల్లె పల్లె తిరుగుతూ ప్రజలను చైతన్య పరిచారన్నారు. గత ప్రభుత్వం సాంస్కృతిక సారథిని స్థాపించి ఉద్యోగం కేవలం 550 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించారని, వేలాది మంది ఉన్నారని, అందరికీ అవకాశాలు కల్పించాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడామన్నారు. కోర్టులో కేసులు వేస్తూ కళాకారుల పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం వచ్చాక కళాకారులకు అండగా ఉంటామని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కళాకారులంతా ఐక్యంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నిజమైన కళాకారులను ఏకం చేస్తూ, నిజమైన కళాకారుల లిస్టు తయారు చేసే క్రమంలో అన్ని జిల్లాల కమిటీలను వేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో గురువారం వరంగల్ అండర్ బ్రిడ్జి రాజశ్రీ గార్డెన్ లో వరంగల్ ఉమ్మడి జిల్లాల తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సభాధ్యక్షుడు కుమ్మరి జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్, ముఖ్య అతిథులు అనువోజు వెంకన్న, అతిథులు కల రాజేశ్వర్ రావు, సిలువేరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలేటి రాజు, దమ్మన్నపేట, ఉపాధ్యక్షులు తండ సదానందం, గజ్జల లింగమూర్తి, సింగన బోయిన లింగన్న, ప్రధాన కార్యదర్శి బిర్రు సురేందర్, పార్నంది రమేష్, గజవెల్లి ప్రతాప్, మోతే రమేష్, పార్నంది రమేష్, కట్ట రమేష్ చంద్ర, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పాలాటి రమేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంకుస్ రాజు, జనగామ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల నరసింహ, మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు మాంతాల సంబరాలు, 250 మంది కళాకారులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల త్యాగాలతోనే దేశంలో ప్రగతి శీల మార్పులు

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గత వందేళ్లుగా ఈ దేశంలో వచ్చిన ప్రతీ ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్ట్ ల, పోరాటాలు, త్యాగాలు ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రం ఈశ్వర సాయి ఫంక్షన్ హాల్ లో సీపీఐ మహబూబాబాద్ జిల్లా నిర్మాణ సమావేశం డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరగగా ముందుగా పార్టీ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ఎగుర వేశారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఏకైక పార్టీ సీపీఐ అని,



మనపార్టీ నాయకత్వం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, నిస్వార్ధంతో పనిచేసి ప్రతీ గ్రామంలో పార్టీని విస్తరింపజేయాలని, బీఆర్ఎస్ ఖాళీ అవుతున్న నేపథ్యంలో మనం ఆ స్థానాన్ని భర్తీ చేసుకోవాలని, రాబోయే రోజులలో పొత్తుల కోసం వేంపర్లాడమని, స్థానిక సంస్థల ఎన్నికలలో మన పార్టీ క్రియాశీలకంగా పాల్గొనడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశా నిర్ధేశం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్ రావు, బి.అజయ్ సారథి రెడ్డి, కట్టేబోయిన శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు నాగేశ్వర్ రావు, పెరుగు కుమార్, వరిపల్లి వెంకన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, పాండురంగా చారీ,చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, ఒమ భిక్షపతి, నవీన్, బాలకృష్ణ, రషీద్ పాల్గొన్నారు.

# బీజేపీ కార్యవర్గ సమావేశంలో సెల్యూట్ తెలంగాణ తీర్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ధర్మారంలోని వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ సెల్యూట్ తెలంగాణ ను తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ఆ తీర్మానాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు బల పర్చారు. అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ మే, 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లకు గాను 8 సీట్లు గెలిపించి, కాంగ్రెస్ పార్టీకి సరిసమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీలో వరంగల్ జిల్లా కార్యవర్గం సెల్యూట్ చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలిచి మొత్తం 119 శాసన సభ నియోజకవర్గాలలో 46 నియోజకవర్గాలలో ఆధిక్యం సాధించింది. మన వరంగల్ జిల్లా విషయానికి వొస్తే అసెంబ్లీ ఎన్నికలు, 2023లో బీజేపీకి పోలైన ఓట్లతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో 2024లో జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ఓట్ల శాతం గణనీయంగా పెరిగింది. ఇంతటి స్థాయిలో బీజేపీ ఓట్ల శాతం పెరగటానికి కృషి చేసిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా ప్రజలకు బీజేపీ పార్టీ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరీష్ శంకర్, రేసు శ్రీనివాస్, వరంగల్ పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఇప్పటివరకు మన ఊరు–మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి ఇంకా ఏవైనా పనులు ఉంటే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న మిడిదొడ్డి వాడ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం గురించిన వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మొక్కను నాటి నీళ్లు పోశారు. విద్యార్థులు కూడా మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇంచార్జి డీఈఓ వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్‌డీఎస్ సమావేశాలను జయప్రదం చేయండి




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఆగస్టు 1, 2 తేదీలలో ఓంకార్ భవన్ బీఎన్ హాల్ బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డీఎస్) జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలని జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ బీఎన్ హాల్ లో జనరల్ బాడీ సమావేశానికి సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మెత్రీ రాజశేఖర్ మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డీఎస్) చదువు- పోరాడు- సాధించు అనే నినాదంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మిస్తున్నదని, దేశవ్యాప్త విద్యార్థి పోరాటాల్లో భాగంగానే 18 రాష్ట్రాలలో బలమైన నిర్మాణం చేసుకునే దిశగా తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో జాతీయ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఐఎఫ్ డీఎస్ 1984లో విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యా విధానాన్ని పరిరక్షించాలని పోరాడి విజయం సాధించాలని నాటి నుంయి నేటి వరకు దేశవ్యాప్తంగా వచ్చిన ప్రజాతంత్ర విద్యార్థి శక్తులను కలుపుకొని ఏఐఎఫ్ డీఎస్ దేశవ్యాప్తంగా నిక్కచ్చితమైన విప్లవకర విద్యార్థి సంఘంగా అవతరించిందని, విద్యార్థి ప్రజా పోరాటాల్లో కీలకపాత్ర పోషిస్తు ముందుకు సాగుతుందని తెలిపారు. అదేవిధంగా ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ బీజేపీ 2014 ఎన్నికల వాగ్దానాల్లో విద్యార్థి లోకానికి, నిరుద్యోగ యువతకు అనేక వాగ్దానాలు చేసింది. వాటిలో ప్రధానంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా నేడు దేశంలో అనేక పోటీ పరీక్షల పత్రాల లీకేజీలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టూ పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పిస్తూ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ స్కాలర్ షిప్ లు, ఫీజు రియింబర్స్ మెంట్, ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని సమరశిల పోరాటాలు నిర్మించాలనే సంకల్పంతో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జాతీయ జనరల్ బాడీ సమావేశాలు ఆగస్టు 1, 2 తేదీలలో హైదరాబాద్ ఓంకార్ భవన్ బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జబ్బర్ నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను రమేష్, టింకటి కుమార్, గడ్డం శ్రీకాంత్, రాజు, విష్ణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఏకకాలంలో రుణమాఫీ

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** రైతుల రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా రైతులకు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చాం, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్న సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయబోతు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు లక్ష వరకు రుణమాఫీ జరుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 వరకు మొత్తం రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వ్యవసాయ అధికారులు, మండల పార్టీనాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** గిర్మాజిపేట, కొత్తవాడ ఆటోనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం నాగమణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మట్టేవాడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి పాఠశాలలోని 8 , 9వ తరగతి చదువుతున్న 115 మంది విద్యార్థిని విద్యార్థులకు తన చేతుల మీదుగా ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ ను పంపిణీ చేశారు. అదేవిధంగా పదో తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కోసం రూ. 4 వేల నగదును అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా వెలుగొందాలంటే విద్య ఒక సాధనమని, దాని కోసం విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరాల దృష్ట్యా తన శక్తి మేరకు సహాయ సహకారాలను అందించగలనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది, సీనియర్ ఉపాధ్యాయులు భూపాల్, బుచ్చి రెడ్డి, దుర్గం రవి, అప్సర్, సరోజినీ దేవి, శకుంతల దేవి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణానికి ఉద్యమం

## సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** పేదల ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ఉద్యమం తీవ్ర తరం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. సీపీఐ కమలాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండు సంవత్సరాల క్రితం నుంచి ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించుట కోసం, డబుల్ బెడ్ రూమ్ లు పంచాలని సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు కొనసాగుతున్నాయని, వేలాదిమంది నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల చెందిన ప్రజలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు విన్నవించినా కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలను నిరుత్సాహపరిచిన చరిత్ర టీఆర్ఎస్ ప్రభుత్వానికుందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించుటకై, డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని నెరవేర్చాలని ఆయన కోరారు. లేకుంటే తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించడం సరికాదన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు రాయితీల పేరుతో అప్పగించారని, ప్రజల సంక్షేమం మరిచారని దుయ్యబట్టారు. ఇటీవల బొగ్గు గనులు వేలం వేస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనడం, ఈ ప్రాంతంలో సింగరేణి సంస్థ ద్వారా వేలాదిమందికి జీవనోపాధి కలిగిన సంస్థలు నిర్వీర్యం చేస్తూ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ పెట్టుబడిదారులకు అప్పగించడం, ఈ ప్రాంత ప్రజల పైన తీవ్ర నిర్లక్ష్యమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రజలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థకు బొగ్గు గనులు వేలం వేయకుండా సింగరేణి సంస్థకు కట్టబెట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన జిల్లా కార్యదర్శి జక్కు రాజు గౌడ్, నాయకులు ధర్మల రామ్మూర్తి, మండల కార్యదర్శి నకిర్తి ఓదెలు, బాలరాజ్, శంకర్, జేరిపోతుల లచ్చన్న, బొజ్జలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ పోలీసుల ఉదారత



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పట్టణ కేంద్రంలోని వరంగల్, ఖమ్మం హైవే పై ప్రమాదకర గుంత ఏర్పడింది. మంగళవారం రాత్రి మరిపెడ మండల వీరారం గ్రామానికి చెందిన తాళ్ల శ్రీను గుంతలో బైక్ అదుపు తప్పి పడి మృతి చెందాడు. గురువారం విషయాన్ని గమనించిన స్థానిక అదనపు ఎస్సై సంతోష్ ప్రమాదకర స్థితిలో ఉన్న గుంతను పూడ్చుడానికి ట్రాలి ఆటోలో ఇసుక, కంకర, సిమెంట్ ను తీసుకొని వచ్చారు. పోలీస్ కానిస్టేబుల్ ముజాఫర్ తలపై తట్ట మోస్తూ ఆ గుంతలో సిమెంట్ ,ఇసుక, కంకరను పోసి పూడ్చారు. పీసీ ముజాఫర్ ను పలువురు అభినందించారు. పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సైకి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యులను నియమించాలి

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర ప్రభుత్వ నిధులతో వరంగల్ లో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్య సిబ్బంది కొరత ఉందని, కాబట్టి, వారిని వెంటనే నియమించాలని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ కోరారు. కేంద్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్మార్ట్ సిటీ పనుల కింద ఇచ్చిన నిధులను కేంద్ర ప్రభుత్వ గైడ్ లెన్స్ ప్రకారం ఉపయోగించక దుర్వినియోగం చేశారని ఆరోపించారు. దీనిపై పాలకవర్గం విచారణ చేపట్టాల్సిందిగా భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ వాయిస్, కాటారం:** వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన సందర్భంగా గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మ్యాక అభినవ్ తెలిపారు. ప్రజలందరూ ఇండ్లకే పరిమితమై ఉండాలని, ఇంటి చుట్టూ నీరు చేరితే సురక్షితమైన ప్రదేశానికి వెళ్లాలని సూచించారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని, సాధారణ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ఏదేని గ్రామంలో చెరువు పొంగినా లేదా చెట్లు కూలిపోయినా, కరెంటు స్తంభం విరిగిపడినా వెంటనే ఆయా శాఖకి లేదా పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ప్రతి సంవత్సరం జూన్ నెలలో జోరుగా వర్షాలు కురిసేవని, ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేవని పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈనెల 19 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించినట్లు ఎస్ఐ అభినవ్ వివరించారు. మూడు రోజులుగా రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఇంకో రెండు మూడు రోజులు వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఎస్ఐ అభినవ్ తెలిపారు. వాతావరణ శాఖ సూచన మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాటారం ఎస్ఐ అభినవ్ విజ్ఞప్తి చేశారు.

# బీజేపీలోకి చేరికలు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నవరంగల్ తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ శివనగర్ కు చెందిన తిప్పని మురళి, పాండవుల రాజు గురువారం డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ సమక్షంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ఆకర్షతులై భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# ఫిల్మ్ సిటీలో శరవేగంగా.. తండేల్

నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి రెండోసారి తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. చందు మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ప్రధాన పాత్రధారులపై కీలకమైన టాకీ పార్టును తెరకెక్కిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో నాగచైతన్య, సాయిపల్లవి డీగ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలు వేషం, సంభాషణలు అత్యంత సహజంగా ఉంటాయని, భారీ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో నటనకుగానూ ఉత్తమ నటిగా రెండు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాల్ని సొంతం చేసుకున్నారు సాయిపల్లవి. ఈ సందర్భంగా ఆమెని 'తండేల్' సినిమా సెట్లో ఆ చిత్రబృందం సత్కరించింది.







# సెప్టెంబర్‌లో.. సైమా అవార్డులు

## జైలర్‌తో పోటీ పడుతున్న దసరా

సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డు సైమా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సెప్టెంబరు 14, 15వ తేదీల్లో దుబాయ్ వేదికగా జరగనుంది. ఇప్పటికే ఈ అవార్డుల కోసం పోటీ పగుతున్న చిత్రాలు, నటీనటులు, టెక్నీషియన్ల జాబితా తాజాగా వెల్లడైంది. అయితే ఇందులో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్' ఏకంగా 12 విభాగాల్లో, తెలుగులో నాని నటించిన దసరా 11 విభాగాల్లో, హాయ్ నాన్న 10 విభాగాల్లో, మలయాళంలో టోవినో థామస్ నటించిన 2018, కన్నడలో దర్శణ్ నటించిన కాటేరా 8 విభాగాల్లో సైమా అవార్డుల కోసం పోటీ పడుతుండడం విశేషం. తెలుగులో ఉత్తమ చిత్రం జాబితాలో దసరా, బలగం, బేబీ, భగవంత్ సింగ్ కేసరి, హాయ్ నాన్న , విరూపాక్ష చిత్రాలు ఉండగా. ఉత్తమ నటులు జాబితాలో చిరంజీవి, బాలకృష్ణ, నాని, ధనుష్, సాయి ధరమ్ తేజ్ పోటీ పడుతున్నారు. ఉత్తమ కథానాయికల జాబితాలో శ్రీలీల, సంయుక్త, పాయల్ రాజ్ పుత్, కీర్తి సురేశ్, శృతి హసన్, మృణాల్ ఠాకూర్ ఉన్నారు. ఉత్తమ దర్శకులుగా అనీల్ రావిపూడి, గోపీచంద్, సాయి రాజేశ్, బాబీ, కార్తీక్ దండు ఉన్నారు. ఉత్తమ సోర్టింగ్ యాక్టర్స్‌గా బ్రహ్మానందం, రవికృష్ణ, అంగద్ బేడీ, విరాజ్ అశ్విన్, ఫృధ్వీరాజ్ సుకుమారన్, దీక్షిత్ శెట్టి ఉన్నారు. తమిళంలో ఉత్తమ చిత్రం జాబితాలో నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన 'జైలర్', మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఉదయనిధి, వడివేలు నటించిన 'మామన్నన్', లోకేశ్ కనగరాజ్ లియో, మణిరత్నం పొన్నియిన్ సెల్వన్-2, వెట్రిమారన్ దర్శకత్వం వహించిన విడుదలై వంటి చిత్రాలున్నాయి. అదేవిధంగా తమిళంలో ఉత్తమ నటుల విభాగంలో రజనీకాంత్, విజయ్, విక్రమ్, శివకార్తికేయన్ (మావీరన్), ఉదయనిధి ఉన్నారు. ఉత్తమ నటి విభాగంలో త్రిష, నయనతార, ఐశ్వర్యా రాయ్, కీర్తి సురేష్, మీతా రఘునాథ్. ఐశ్వర్య రాజేష్ ఉన్నారు. ఉత్తమ దర్శకుల కేటగిరీలో నెల్సన్, లోకేష్ కనకరాజ్, మణిరత్నం, వెట్రిమారన్, అరుణ్ కుమార్, మారి సెల్వరాజ్ ఉన్నారు.

# పుష్ప-2తో కన్నప్ప ఢీ




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. భారీ బడ్జెట్, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా విష్ణు పెట్టిన పోస్ట్‌తో రిలీజ్‌పై కారిటీ వచ్చింది. 'డిసెంబరు 2024' అని ఆయన ట్వీట్ చేశారు. కన్నప్ప హ్యాష్‌ట్యాగ్ జోడించారు. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. 'పుష్ప 2' డిసెంబరు 6న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' డిసెంబరు మూడు ,నాలుగో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నాయని సినీ వర్గాల సమాచారం. ఈ పాన్ ఇండియా చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్ బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలోనూ విడుదలై, ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా హాలీవుడ్ లెవల్లో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఒకవేళ ఇదే నిజమైతే మంచు విష్ణు భారీ సాహసం చేయబోతున్నాడు. ఎందుకంటే ఇప్పటికే డిసెంబర్‌ను బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ బుక్ చేసుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ రాబోతుంది. డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ సినిమాకు పోటిగా కన్నప్పను దించడం అనేది సాహసంతో కూడుకున్న పని అని ఇది కన్నప్పకు ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. కాగా కన్నప్ప విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





# ఉరుకు పటేల

## తేజస్ కంచర్ల విభిన్నమైన చిత్రం

హుషారు' వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన నటుడు తేజస్ కంచర్ల ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం తేజస్ చేస్తున్న 'ఉరుకు పటేల' చిత్రం.. ప్రేక్షకులకు ఆయనని మరింత దగ్గర చేస్తుందని ఎంతో నమ్ముతున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'గెట్ ఉరిక్గి÷డ్' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. ఈ ఫస్ట్ లుక్‌తో పాటు చిత్ర వివరాలను తాజాగా మేకర్స్ తెలియజేశారు. ముందుగా ఈ పోస్టర్‌ను గమనిస్తే.. తేజస్ కంచర్ల పరిగెడుతుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరో వైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని కలిగించేలా ఉంది. ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సిన అన్ని అంశాలు ఉంటాయనే దానికి సింబాలిక్‌గా పోస్టర్‌ని డిజైన్ చేశారు. అలాగే ఈ టైటిల్‌కు మాదిరిగానే.. సినిమా కూడా ఉరుకే ఉరుకు అన్నట్లుగా ఉంటుందనేలా ఈ ఫస్ట్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తోంది. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ 'ఉరుకు పటేల' సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని ఈ సందర్భంగా చిత్రయూనిట్ తెలియజేసింది.



# 47మంది లబ్ధిదారులు..

## రూ.47.05 లక్షల విలువైన చెక్కులు

### ఎంపి కడియం కావ్య

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** కళ్యాణ లక్ష్మి ద్వారా లింగాల ఘన్ పూర్ మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు రూ.47,05,452, సీఎం సహాయ నిధి ద్వారా 20 మంది లబ్ధిదారులకు రూ.4,58,500 విలువైన చెక్కలును వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. లింగాల ఘన్ పూర్ మండలం, నెల్లుట్ల గ్రామం కెబీఆర్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కడియం కావ్య, కడియం శ్రీహరి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకే విడతలో రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తున్న రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి రూ.25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందని గుర్తు చేశారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదని ఆరోపించారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.

**సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు..**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని స్టేషన్ ఘన్ పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా ముందుకు సాగుతున్నామన్నారు. లింగాల ఘన్ పూర్ మండలంలోని ప్రతి ఎకరానికి ఏడాదిలోపు గోదావరి జలాలను అందించే బాధ్యత తనదన్నారు. లింగాల ఘన్ పూర్ అభివృద్ధికి కృషి చేస్తానని, మీ అందరి మధ్య ఉండి మీ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ..**

ఉద్యోగానికి విరమణ ఉంటుంది తప్ప..ప్రజాసేవకు విరమణ ఉండదని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవి విరమణ, వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపీపీ, ఎంపీటీసీలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్, మాజీ ఎంపీపీ సరిత, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు కూల్చిన వ్యక్తిని అరెస్టు చేయాలి

## సీపీఎం నాయకుల డిమాండ్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** బట్టుపల్లి రోడ్డు లోని మల్లు స్వరాజ్యం నగర్ (టు) లో నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను కూల్చి వేసిన అబ్బాస్, అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి రెండు గంటల సమయంలో భూబకాసురుడు అబ్బాస్ పదిమంది రౌడీలను వెంట తీసుకొని వచ్చి గాఢ నిద్రలో ఉన్న నిరుపేదలను భయభ్రాంతులకు గురి చేశారని, రాడ్లు కత్తులతో చంపుతామని బెదిరించి బుల్ డోజర్ తో గుడిసెలు నేలమట్టం చశారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, సింగారపు బాబు ఘటనా స్థలాన్ని సందర్శించి పేదలకు అండగా నలిచారు. 495 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిని తమదిగా దొంగ పట్టా చేయించుకొని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి అని తేల్చినప్పటికీ అబ్బాస్ తన రౌడీ గ్యాంగ్ తో పేదల భూమిని ఆక్రమించుకునేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. తక్షణమే అబ్బాస్ తోపాటు అనుచరులను అరెస్టు చేయాలని, పేదలకు నష్టపరిహారం చెల్లిచడంతోపాటు డబుల్ బెడ్ రూం కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సాజియా, జుబేదా, ఇస్మాయిల్, యాకూబ్ పాషా, స్వరూప, దివ్య, తదితరులు పాల్గొన్నారు.



# బలాకా, విజయామాతగా అమ్మవారు

నగరంలోని సుప్రసిద్ధ భద్రకాళీ దేవస్థానంలో శాకంబరి నవరాత్ర మహెూత్సవాలు గురువారం 13వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారి ఉత్సవ మూర్తులను ఉదయం కాళీ క్రమాన్ననుసరించి 'బలాకా'గా షోడశీ క్రమాన్ననుసరించి 'విజయామాత'గా అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. బలాకా అమ్మవారు భక్తుల శత్రువులపై పిడుగుల వర్షాన్ని కురిపించి శత్రు నాశనం చేస్తుందని, విజయా అమ్మవారు విజయాన్ని అందిస్తారని ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు దంపతులను ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి ఆధ్వర్యంలో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వచన చేశారు. **- వరంగల్ వాయిస్, వరంగల్**



# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన 102 మంది దివ్యాంగులకు రూ.42 లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రై సైకిళ్లు, రూ.2.70 లక్షల విలువైన ఆరు ల్యాప్ టాప్ లు, ఐఐటీలో సీటు సాధించిన దివ్యాంగురాలికి ఫుల్లీ ఆటోమేటెడ్ త్రిచక్ర వాహనాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ఆలింకో అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగులు తదితరుల పాల్గొన్నారు.



**వికలాంగులకు అవమానం..**

ఏనుమాముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వికలాంగులకు అవమానం జరిగిందని నవ తెలంగాణ వికలాంగుల స్టేట్ ప్రెసిడెంట్ ఎండి.అజీమ్ ఆరోపించారు. వికలాంగులకోసమే ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో వికలాంగుల నాయకులు, జిల్లా మాజీ కమిటీని స్టేజి మీదకు ఆహ్వానించకుండా అవమాన పర్చారన్నారు. అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు.

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి




**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కూడిన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాంచంద్రు నాయక్ పేర్కొన్నారు. డోర్నకల్ మండల కేంద్రంలోని సెయింట్ అగ్నస్ హై స్కూల్ లో జరిగిన విద్యార్థుల ఎలక్షన్ డే కార్యక్రమానికి రాంచంద్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు క్లాస్ రూమ్ లీడర్‌ను ఎన్నుకోవడంలో సమాన దృష్టే కాకుండా ఓటింగ్ ద్వారా నాయకుడిని ఎంచుకోవటం ఎలా అన్న విషయం తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రూప్, క్లాస్ లీడర్లను బ్యాడ్జీలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రణధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమారస్వామి, అంజయ్య, శ్రీనివాస్, ఇన్నారెడ్డి, రాకేష్ వర్మ, కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com